ప్రతి రాత్రిలాగే హాస్టల్ రూములకేసి వార్డెన్ చెకింగ్ కొచ్చే ఆ తొమ్మిది గంటల ప్రాంతంలో —
అదే పనిగ గది తలుపుల పైని చప్పుడయితే —
ఆ వొచ్చింది వార్డెనే అనుకుని హడలిపోయేరు లోపలున్న కుర్రాళ్లు

అమ్మాయి ఫోటో

కొప్పుల నాగభూషణం



ఆడుతోన్న పేకాటని అప్పటికప్పుడే కట్టేసి చేతుల్లోని పేకముక్కల్ని ఎక్కడి వక్కడ దిళ్లకింద సర్దేసి పుస్తకాలు పట్టుక్కూచున్నారు బుద్ధిగా. వెంటనే వినిపించే వార్డెన్ గొంతుక కోసం ఎదురు చూస్తున్నారు బెరుగ్గా.

అప్పుడు వాళ్లనుకున్నట్టే —

ఒక్క నిమిషం వ్యవధిలో —

అవతల్నుంచీ అతని గొంతు వినిపించలేదు గాని మళ్లీ తలుపులు తట్టిన చప్పుడు మాత్రం అయింది.

"అయితే లోపలికి చూడంది గాని వెళ్ల డన్నమాట గురుడు" అనుకుంటూ, ఇక లీయక తప్పదన్నట్టు హెచ్చరికగా అందరి వంకా చూశేడు బాబు. చూసి, పట్టుకున్న పుస్తకాన్ని ఎడంచేతి లోకి మార్చి చదువుతూ ఆపేసి నట్టనిపించేలా అందులో ఏదో ఓ పేజీ లోకి చూపుడు వేలిని చేర్చి వెళ్లేడు గుమ్మం వేపు వెళ్లి గొళ్లెంమీద చెయ్యి వేశేడు. మళ్లీ వెనక్కి తిరిగి కర్టెన్ తొలిగించే ముందు స్టేజిమీది నటులంతా ఎవరి పొజిషన్లలో వాళ్లున్నారా లేరా అని సరిచూసే షేక్ స్పియర్‌లా తను వున్నాడని అనుకుంటూ (అతని పేరు మీదుగా చెలామణీ అయ్యే నాటకాలన్నీ అసలు షేక్స్పియర్ రాసినవి కావనీ, అతను అక్కడెక్కడో నాటకాల కంపెనీలో కర్టెన్లు లాగుతోండే వాడనీ వాదించేడు వాళ్ల లెక్చరర్ బుచ్చుడు— సారీ – గురుడు వాళ్లనోమారు చూసి తీసేశేడు గొళ్లెం.

అంత హంగామాచేసి కుర్రాళ్లంతా, చేసిన తప్పు కళ్లకెదుట కనిపించకున్నా కనిపించే ఆ తప్పు చేసేమన్న కాంప్లెక్స్‌ని ముఖంమీదికి తెచ్చుకున్న సీరియస్‌నెస్‌లో దాచేసి జిరాఫీలా మెడలు చాపి తిన్నగా తెరుచుకున్న ఆ తలుపులవేపు చూస్తే... చూస్తే.

తీరా వాళ్లకి కనిపించినవాడు నల్లని పాంటువాడు, నలనల్లని పువ్వుల తెల్ల షర్టువాడల్లన రేగిపోయి ముఖమంతట వ్రేలెడి క్రాపువాడు – మూడు పూవులారు కాయలన్నట్టుగా మూడేళ్ల డిగ్రీ కోర్సుని ఆరేళ్లు కాకున్నా ఆరుమార్లుగా పరీక్షలు రాసి ఆరిపోయే యూనివర్శిటీ ఖ్యాతిని ఆఖండంగా వెలగబెట్టినవాడు. వాడు ఏకైక జీవుడు — ధనంజయుడు!

కాలేజీ తెరిచి వారం రోజులవుతోన్నా రివాజు తప్పక అన్నినాళ్లూ మేనమామ గారింట్లోనే గడిపి అక్కడి కసిగందని కాయగూరలు, కల్తీలేని పాలూ పెరుగు, కంటికింపైన పచ్చని పొలాలు, మామ కొడుకులూ మరదళ్లతో హాయిగా అయ్యే కాలక్షేపం, ఆరుబయట రాత్రుళ్లు కళ్లలోకి జారి వెన్నెలకి మల్లే కలల్లో కరిగిపోయే మంచి నిద్రా—వీటి నన్నీటినీ వొదిలి రాలేక, రాలేక ఇకతప్పక ఎల్లాగో వొచ్చేడు కాలేజీకి.

అతన్ని చూడ్డంతోటే వొచ్చేడన్న సంతోషంకన్నా అంత గల్లంతుని సృష్టించే డన్న కోపమే ఎక్కువైంది బాబుకి.

"ఒక్కమారు కొంతిచ్చి చావక ఎంత గొడవ చేసేవురా వెధవా!" అంటూనే అతని చేతిలోని సూట్ కేస్‌ని అందుకున్నాడు. కుక్కిన పేనుల్లా లోపల కూచున్న తక్కిన కథానాయకులంతా పేకముక్కలకిమల్లే పుస్తకాలని గిరాటేసి లేచేరు ఫ్రీగా.

"ఏరా కింగ్‌లా ఇంతాలస్యంగానా రావడం అవతల రెమ్మీలో పాయింట్లలాగా ఆబ్సెంటయిన రోజులు పెరిగిపోతోంటే?" అంట్లూ పలకరింపుగా మందలించాడో జోకరు. అంటే పేకాట్లో జోకర్ అని కాదు అర్థం— జోకులు దించేవాడని. అసలు పేరు అచ్యుతరావు.

లోపలికొచ్చేడు ధనంజయ. వెనకాలే రిక్షావాలా వొచ్చి ఓ లెదర్ కేసూ, బెడ్డింగూ వుంచి వెళ్లేడు.

"ఏరా మామగారి వూరెళ్లి మర్చిపోయావా మమ్మల్ని?" అన్నాడో మధ్య తరగతి మానవుడు. మామగారి వూరంటే మరదలికి మరో పేరు ఇంతకీ ఈ మాటని అడిగినతని పేరు మాత్రం ప్రభాకరం.

"మిమ్మల్ని మరిచినా మన పేకముక్కల్ని మాత్రం మరవన్లేరా నాయనా!" అన్నాడు ధనంజయ లుంగీ చుట్టుకుని బాత్‌రూం వేపు వెళ్తూ

"తినడానికేమైనా తెచ్చేడో లేదో మన వాడు" సూట్‌కేస్ తెరిచి ఘుమఘుమలాడే కారంపప్పు చేతపుచ్చుకున్నాడు. ధనంజయ పూర్నించి వొస్తున్నాడూ అంటే, తక్కిన వాళ్లకంటే అతనికి ఇదిగో ఇల్లాంటివాటి మీదే ధ్యాస ఎక్కువ అందరికీ పంచిపెట్టి ముందుగా కరకరలాడించడం తనే మొదలెట్టేడు ప్రభాకర్.

సోప్ తెచ్చి అల్మయిరాలో వుంచేడు ధనంజయ. టవల్‌తో మొహం ఒత్తుకుంటూ డబుల్‌కాట్‌మీద కూచున్నవాళ్లకి దగ్గరగా కుర్చీ లాక్కుని కూచున్నాడు.

అంతసేపూ కిక్కురుమనకుండా వుండి లేనట్టే వూరుకున్న రవీంద్ర అప్పుడడిగేడు అతన్ని— ఆలస్యంగానయినా అసలు విషయాన్ని "ఏరా అబ్బాయ్! ఎల్లా సాగింది ప్రయాణం?" అని.

కుర్చీలోనే కూచుని, కిటికీలో వున్న అద్దంలో మొహం చూసి తల దువ్వుకుంటోన్న ధనంజయకి రవీంద్ర అడిగిన ప్రశ్నతో ఆ రోజుటి తన అనుభవం గుర్తొచ్చి, దాని తాలూకు ఆనందం నవ్వుగా మారి పెదాలమీదుగా సమాధానంలా జాలువారింది. అతనన్నాడు తల దువ్వుకుంటూనే "నా ప్రయాణం ఈమారు దివ్యంగా జరిగిందిరా రవీ! ఉత్తరం రాస్తూ 'విష్ యు ఎ హేపీ జర్నీ' అని నువ్వాశించింది నిజమైనందుకు విధిగా నీకు నా థ్యాంక్స్ చెప్పుకోవాలి. రేపటికి 'బృందావన్'లో స్పెషల్ స్వీట్ తినిపిస్తాన్నీకు" దువ్వుకోడంముగించి దువ్వెన పడేసేడు ధనంజయ.

"ఏమిటిగురో కథ? కొంపదీసి కలర్‌ఫుల్ ఫిగరేదయినా కంపెనీ ఇచ్చిందా ఏమిటి నీకు జర్నీలో?" అడిగేడు అచ్యుతరావు కూజాలోంచి నీళ్లొంపుకుంటూ.

"అక్షరాలా అదే జరిగిందిగా బ్రదర్! ఎంతగా ఎదురుచూస్తాన్సి, ఎదురు చూసి వేటాడినా ఇన్నాళ్లూ ఒక్క చీర కొంగయినా తగిలిందికాదు బస్సుల్లో. కాని ఈమారు మాత్రం నా పంట పండింది. నా సీటు పక్కన్నే ఓ బ్యూటీ క్వీన్ కూచుంది నీక్నీల మార్పిళ్ళు, పలకరింపులు, ఆషామాషీ కబుర్లు, అడ్రస్ కనుక్కోడాలూ, ఆగిన చోట హోటల్ టిఫిన్లూ... ఓహ్...ఒక్కటేమిటి? బోర్ అనేమాటే అనిపించలేదు. నాకు గూడూరువరకూ. అయినా నా దురదృష్టం – అక్కడికి దగ్గరేనట ఏదో వాళ్ల బంధువులవూరు. దిగేసింది అక్కడే" చెప్పడాన్ని ఆనందంగా మొదలెట్టి ఇల్లా వాపోతూ విషాదంలో ముగించేడు ధనంజయ

"ఓరి జయుడూ! నిజమా నువ్వు చెప్పిందంతా?" విని నోరు వెళ్లబెట్టేడు బాబు.

"ఆఁ... ఏ డేదో కోస్తున్నాళ్లేవోయ్ కోతలు." నమ్మలేనట్టు తేలిగ్గా తీసిపారేసేడు ప్రభాకర్. ఆ అవడంలో ధనంజయకి ఎదురయిన అనుభవంమీది అనుమానంకన్నా "ఇల్లా జరిగుండకపోతే బావుణ్ను" అనే అసూయతోడి ఆకాంక్ష ధ్వనించింది.

"ఋజూ చూపెడతాను కావాలంటే" అంటూ లేచి, సూట్‌కేస్ తెరిచి ఓ ఫోటో తీసేడు ధనంజయ. చూపెట్టేడు బాబుకి.

నడుంనుంచి పైకి చాలా క్లోజప్‌లో తీసిన వో అందమైన అమ్మాయి ఫోటో అది పాస్‌పోర్ట్ సైజ్‌లో వుంది. దాని వెనక నాజూకైన అక్షరాలతో రాసిన అడ్రస్‌వుంది

"వాటె లక్కీ యు ఆర్ జయుడూ!" ఆ ఫోటో అందుకుని,అందులోని అమ్మాయిని చూసేడు బాబు వెనక్కి తిప్పి, 'మోహిని' అని రాసివున్న పేరుని పైకి చదివి, 'ఫైన్ నేమ్' అని వో కాంప్లిమెంట్ పారేసి ఫోటో ప్రభాకర్‌కిచ్చేడు. ప్రభాకర్‌నించి అచ్యుతరావుకీ, అతన్నుంచి రవీంద్ర చేతికీవొచ్చి చేరింది ఆ ఫోటో.

అమ్మాయిని చూశేడు రవీంద్ర. ధనంజయ్ మొహంలోకి మార్చిచూసి, అతనితో ఏదో అనబోయి, మానుకుని మళీ చూశాడు ఆమెని. వెలగబోయి మానేసిన ట్యూబ్ లైట్‌లా ఏదోఒకమాట అతని పెదాలమీదే జారిపోయింది వెనక్కి. ఫోటో తిప్పి అడ్రస్ చూశేడు. నవ్వుకున్నాడు.

"ఇకనేం? గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్న మాటే! రాస్తావా వుత్తరాలు?" అడిగేడు రవీంద్ర.

"అదేపని రేపట్నుంచి" అన్నాడు ప్రభాకర్.

"నీకు ఫోటో ఇచ్చిందే మరి నువ్వేమిచ్చావు ఆవిడకి?" అడిగేడు బాబు.

"నా కర్చీఫ్" ఆ నలుగుర్లో తనే హీరో అయ్యేడన్న సెల్ఫ్ ఎడ్మిరేషన్ మెరుస్తోందతని కళ్ళలో.

"వెరీ గుడ్! హేపీ క్లయిమాక్స్‌తో ముగిసిందీ రోజు. ఇక పడుకుందాం రండి" పక్కలు సర్దుకుని, మేడపైకి వెళ్లేరు ముగ్గురూ – రవీంద్ర మినహాయించి.

"వొస్తానివ్వుడే" అంటూ తనుమాత్రం మిగిలి గదిలో టేబుల్‌లైట్ వేసుకుని కూచున్నాడు రవీంద్ర. ఆ ఫోటో ముందుంచుకుని లెటర్‌పేడ్ అందుకున్నాడు.

"డియర్ మృణాళినీ,

క్షేమంగా చేరేను తిరువళికి అక్కణ్నుంచి నేనొచ్చేప్పుడు "నిన్ను చూడాలంది అమ్మ, ర"మ్మంటే రావన్నావు నాతో "నేనే వెళతా" వన్నావు నువ్విప్పుడు విూ అత్తమ్మ దగ్గర వున్నావని తెలిసే ఈ ఉత్తరం కేరాఫ్ అని నాన్నగారి పేరుతోనే రాస్తున్నా. నువ్వక్కడుండడం అప్పుడే నాకెల్లా తెలిసిందా అని ఆశ్చర్యపడకు. బస్సుల్లోనయినా, సినిమా హాళ్లలోనయినా నీ అల్లరి మానవనేది ఎల్లాగు తెలిసిన సంగతే నాకు గూడూరు వరకూ ట్రావెల్ చేసి ఓ తారుడబ్బా అబ్బాయికి నువ్విచ్చిన ఫోటో– మొన్న నెలల్లోనే తీసిందే- నిక్షేపంలా ఇప్పుడు నా దగ్గరే వుంది. పేరు మార్చి, వూరు మార్చి,

వాచీవద్దు రేడియో కావాలని, లేకపోతే రేడియోవద్దు స్కూటర్ కావాలనీ అల్లుడు అలకపానుపు ఎక్కితే ఎలాగోలా తీరుపొంగాని...

"నాకు మగపిల్లవాడు కావాలంటే మీ అమ్మాయి ఆడపిల్లని కన్నది' అ అలిగి కూర్చుంటే ఎలా ఛావాలే!!!

హైదరాబాద్ నోట్ బుక్

శ్రీ దమ్మాలపాటి శేషగిరి శర్మ :

యదిదం భువనేషు దృశ్యతే
నిఖిలం స్వాత్మతయా విభావయ,
త్యజ భూతిషు నిత్యతాధియం
నచ కాంక్షస్వ మృషాధ నాదికం

ఈ లోకాలలో కనిపించే దానినంతా ఈశ్వరా వాస్యంగా చూడు. కానబడే భూతులలో నిత్యత్వ బుద్ధిని వదలు— అవి నిత్యం అనుకోవద్దు. మాయా ధనాదికం ఆకాంక్షించవద్దు.

శతవత్సర జీవితం నరో
విహితం కర్మ నిరీహయా చరేత్,
అమునైవ పథా చరన్ కదా
స్వసుఖం కర్మ ఫలం నవిందతే.

నరుడు నూరేళ్ళూ విధివిహితమైన కర్మను నిరీహతో ఆచరించాలి. ఈ మార్గంగా ఆచరిస్తూ వుంటే అతనిని అశుభమయిన కర్మఫలమేమీ అంటదు.

ఇవి ఈశావాస్యోపనిషత్తుకు మిత్రుడు శ్రీ దమ్మాలపాటి శేషగిరిశర్మ సరళ సంస్కృత పద్యానుసరణంలోని రెండు పద్యాలు. శేషగిరి శర్మ నైష్ఠికుడు. ఆయన పితృపాదులు శ్రీ వెంకరావుగారు సుప్రసిద్ధవిద్వాంసులు శ్రీ కనుపర్తి మార్కండేయ శర్మగారితో పాటు వైదిక ధర్మప్రచారం చేసిన నైష్ఠికులు. శేషగిరిశర్మ నైష్ఠికత, వారినుంచి సంతరించుకొన్నదే. శేషగిరిది ఇతరులను బాధించని ఇతరులను ఆక్షేపించని సహ తన ధర్మ పరాయణత కనుకనే ఆయన పరివేష మధ్య గతుడయిన సూర్యునిలాగ వుంటాడు. శేషగిరి ఈశావాస్యమే కాక దశోపనిషత్తులను సరళశైలిలో కావ్యాలలాగ రచించడంతోపాటు ఉపనిషన్మతాన్ని అనువంశికంగానే ఆచరణలో పెట్టినవాడు గనుక పూర్వ భాషిత్వం, ఏదడిగినా, ఏది చెప్పదలచినా ఎదుటివాని హృదయకేదారంలో ప్రేమనారులు పోసే చిరునవ్వుతో, చెప్పడం, చెప్పినది స్పష్టంగా, సూటిగా చెప్పడం అలవాటయ్యాయనుకుంటాను. లక్ష్యశుద్ధి కలవాళ్ళ పలుకులోని పగిమశాలే అలాంటివి. శేషగిరి లక్ష్యం. ధర్మప్రచారం, సంస్కృతి ప్రచారం. చదివింది సాహిత్యాలంకార శాస్త్రాలయినా, ఆయనకు వచ్చింది ధర్మప్రచారం, ఇతరా బాధితమైన ఇతరా బాధకమైన సత్పథంలో నడవడం. దాదాపు తరంగా సంస్కృతోపాధ్యాయుడుగా పనిచేశాడు. పెక్కు సభలలో ఆంధ్ర సంస్కృతాలలో సరళ సుందరంగా కమ్మని రాగగంధి పద్యపఠనంతో ప్రసంగాలు చేశాడు. శృంగేరి, పుష్పగిరి, కామకోటి సంస్థానాలలో సన్మానాలు పొందాడు. ఇటీవల కాశీలో జరిగిన సార్వభౌమ సంస్కృత ప్రచారసభ రజతోత్సవంలో దక్షిణాపథ సంస్కృత పత్రికల ప్రతినిధిగా పాల్గొన్నాడు. దేశమంతా తిరిగాడు. ఇంతటి కవి, విద్వాంసుడు అయినా, విద్యయొసగును వినయంబు అనే సూక్తికి తార్కాణంగా కనిపించే సజ్జనుడు కుంభగత ప్రదీప కళిక వలె ఉంటాడు. ఉపనిషద్ జ్ఞాన దీపితమైన ఈ కుంభగత ప్రదీపకళిక వెలుగులు కుంభముఖంనుంచి వెలువడి విశాల ప్రపంచానికి వెలుగు వెలార్చుతుందనడంలో సందేహంలేదు. అందులోను ఉపనిషత్తులను యథా మాత్రంగా సంస్కృత పద్యానువాదం, సమగ్రమైనది తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ నుంచి వరసారావుపేటనుంచి వెలువడుతున్నందుకు సంతోషిస్తున్నాను. శేషగిరి రచనలోని సరళతను సౌందర్యాన్ని పాఠకులకు మరి రెండు శ్లోకాలు ఉదహరించకుండా ఉండలేక పోతున్నాను. ఇవి కఠోపనిషత్తు అనువాదంలోనివి :

పితరం నరకా ద్విమోక్తు కామః
నచికేతో ప్రజగామ సన్నిధిమ్,
వినయేన కృతాంజలి ర్బభాషే ;
సమకస్మై ప్రదదాసి మామితి.
అధిగత్య యమః స్వమందిరం
జ్వలదగ్ని ప్రతిమం నిరీక్ష్యతమ్
అతిథిః జ్వలనో దహేదనో
శమయాంభో భిరితి ప్రబోధితః.

ఇటీవల ఈయన హైదరాబాదులో చాలాచోట్ల ప్రసంగించారు. ఈయన సోదరులు డాక్టర్ దమ్మాలపాటి రామారావు రాష్ట్ర విధాన సభ సభ్యులు,

విజయానికి జనతా జతనం :

యాదవులలో ముసలంలాగ కాంగ్రెస్‌లో ముసలం పుట్టి అగ్ర నాయకులు అమీతుమీ తేల్చుకోడానికి సన్నద్ధులయిన సందులో జనతా పార్టీ రాష్ట్రంలో బలపడడానికి ప్రయత్నిస్తున్నది. కేంద్రపార్టీ నాయకులు చంద్రశేఖర్, నానాజిదేశ్‌ముఖ్ రాష్ట్రంలో పర్యటనలు జరుపనున్నారు. రాజీనామా యిచ్చిన మంత్రులు పిడతల రంగారెడ్డి, ఆనం వెంకటరెడ్డి, టి. చొక్కారావు జనతా పార్టీలో చేరనున్నారు. రాష్ట్ర విధాన సభ ఎన్నికలలో రాష్ట్ర జనతా అధ్యక్షుడు తెన్నేటి విశ్వనాథం పాల్గొనడని ఆయన సన్నిహితులు అంటున్నారు. జనతాలో లోగడ ఏర్పడిన అసంతృప్తి తొలగి పోయిందని, ఎన్నికలలో జనతా విజయావకాశాలు ఎక్కువగా వున్నాయని జనతా పార్టీ వారు అంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో చీలికలు వస్తే ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు కాంగ్రెస్‌ను విడనాడడం వుండదని అంటున్నారు.

ఉపశ్రుతి :

"ఒక నాటకం జరుగుతూండగా రెండు రంగాలు కాగానే జనం వెళ్ళి పోతున్నారు. "ఏమైనా నాటకం జనాన్ని కదిలించింది చూశారా? అన్నారు మిత్రులు శ్రీ ఐన్రయ్య. "మనసును కదలించక పోగా, ఇదా కదలించడం, సమూలంగా? అన్నాడు ఒక పెద్ద మనిషి.

— తిరుమల రామచంద్ర.

అమ్మాయి ఫోటో

అడ్రస్‌నే అసలు తారుమారుచేసి నువ్వు చేసిన గల్లంతంతా ఎల్లా వుంటుందో ఊహించుకుంటున్నాను. రేపట్నుంచీ ఆ అడ్రస్‌కి ఉత్తరాలు రాయడం మొదలెట్టి ఎంతగా 'లాఫింగ్ స్టాక్' అవుతాడో పాపం, మా వాడు బలే కాలక్షేపం ఇకమీదట మాకు ఈ సంగతిని వానికి తప్ప మిగతా మా రూం మేట్స్ ఇద్దరికీ చెప్పెట్టాలి సమయంచూసి.

పోతే—

నువ్వింకెవరికీ ఫోటోలివ్వకు ఎందుకంటే ఇదేదో ఏక్సిడెంటల్‌గా నా చేతికి వొచ్చింది గాని అవి చుట్టి చుట్టి చివరికి నా చేతికే వొస్తాయనే గ్యారంటీ లేదు.

తర్వాత—

వాడిచ్చిన కర్చీఫ్— అది నాదే— దాచిపుంచుకో. ఎగ్జిబిషన్‌లో నే కొన్న కర్చీఫ్‌ని ఇంటికెళ్ళబోయి బస్సెక్కుతూ ఎత్తుకోడం మరిచేనని లాక్కున్నాడు నా చేతిలోంచి.

ప్రస్తుతం నువ్వున్న ఇల్లే తొందర్లో మనం వున్న ఇల్లుగా మారాలని కోరుతూ

సెలవు తీసుకోనా ?

యువర్స్ - రవీంద్ర

ఉత్తరం పూర్తిచేసి, లైట్ తీసేసి బెడ్డింగూ ఒ పుస్తకమూ ఎత్తుకొని తాసూ మేడ మీదికెళ్ళేడు రవీంద్ర.

"ఫోటో ఏదీ ?" అని అడిగితే మరునాటి ఉదయం "ఈ పుస్తకంలోనే పెట్టినే అయ్యో! గాలికి కొట్టుకు పోయిందేమో" అని చెప్పాలి ధనం జయకి చివర 'సారీ' చేర్చాలి" అనుకుంటూ పడుకున్నాడు.